సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
బుధవారం
5 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు





- ప్రతి పది లీటర్లకు ఒక లీటర్ మిగులు
- నిండా మునుగుతున్న వినియోగదారులు
- ఉమ్మడి జిల్లాలో కనుమరుగైన సివిల్ సప్లై శాఖ అధికారుల తనిఖీలు

# ఎలక్ట్రానిక్ చిప్‌లతో మోసాలు..?

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:**

ఒక వైపు పెట్రోలు ధరలు రోజురోజుకు మండిపోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల పేరుతో వినియోగదారుని దోచేస్తుంటే మరో వైపు పెట్రోలు బంకుల యాజమాన్యం, సిబ్బంది మోసానికి పాల్పడుతున్నారు. పెట్రోలు పంపుల్లో ఎలక్ట్రానిక్ చిప్లను అమర్చడం ద్వారా డిస్ప్లే మదర్ బోర్డులను టాంపరింగ్ చేస్తున్నారు. ఈ చర్యలకు పాల్పడటం ద్వారా పెట్రోలు పంపులోని ఇంధన ప్రవాహానికి అంతరాయం కలిగించేలా ఒరిజినల్ సర్క్యూటును మళ్లించి ప్రతి పది లీటర్లకు ఒక లీటర్ డీలర్ కు మిగులు ప్రయోజనం కలిగేలా వ్యవహరిస్తున్నారు. ఈ విధానాన్ని రెండిల క్రితమే హైదరాబాద్ కేంద్రంగా నడుపుతున్న ముఠాను అందులో తీసుకోవడంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనూ అనేక చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో కూడా పలు బంకుల నిర్వాహకులు అక్రమాలు పాల్పడి నట్లుగా కేసులు కూడా

మిగతా 3వ పేజీలో





## ఆలపాటికి అభినందనలు తెలిపిన రమణ, రాఘవులు

**గుంటూరు మేజర్ న్యూస్ :** పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. కూటమి అభ్యర్థిగా గెలుపొందిన ఆలపాటి రాజాకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో శివశక్తి లీలాంజన్ ఫౌండేషన్ మేనేజర్ జీవి రమణారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గంగినేని రాఘవరావు తో పాటు టిడిపి నాయకులు ఉన్నారు.



## ప్రమాదాలకు నెలవు... వెల్లటూరు కెనాల్

**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో ఉన్నటు వంటి నాగార్జునసాగర్ కాలువ ఆనుకుని ప్రవహిస్తున్న చిన్న కాలువ ప్రమాదాలకు కేరాఫ్ గా మారింది ఈ కాలువ రోడ్డుకు ఇరువైపులా గతంలో రోడ్డు నుంచి మూడు నుంచి నాలుగు అడుగుల హైట్ లో రాఫులు ఉండేవి ఆ రాఫులు వచ్చే పోయే వాహనాలను పశువులలో బాటచారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా గుర్తుగా ఉండేవి కానీ ఒకవైపు రాపు కూలిపోవడంతో రోడ్డుకు సమాంతరంగా కనపడకుండా వచ్చే పోయే జనాభా కి అర్థం కాకుండా పశువులు అర్థం కాక దానిలో పడి మరణిస్తున్న దానికి సంబంధించిన అధికారులు మొద్దు నిద్రలో ఉంటున్నారు అనటానికి ఇది ఒక నిదర్శనం మెయిన్ రోడ్డుకు పక్కనే ఉన్న దాని గురించి పట్టించుకోకపోవడం పట్ల అధికారులు ఏమాత్రం పనిచేస్తున్నారు అంటానికి ఇదొక నిదర్శనంగా చూసుకోవచ్చు దీని గురించి గతంలో ఎంతమంది ఎంతమందికి చెప్పిన ఎలాంటి చర్యలు తీసుకో పోవడం పట్ల కోపాదితులు అవుతున్నారు. ఇంత ప్రమాదానికి దగ్గరగా ఉన్నటువంటి ఇలాంటి వాటి పట్ల అధికారులు ఎందుకు స్పందించట్లేదని ప్రజల నిలదీస్తున్నారు.





## ఎరుకుల బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :** బాపట్ల జిల్లా నగరం మండల కేంద్రంలో ఎరుకుల (ఎస్టీ) సామాజిక వర్గానికి చెందిన ఏడో తరగతి చదువుకుంటున్న 11 సంవత్సరాల బాలికను ఇంటర్మీడియట్ చదువుతున్న మరకా వినయ్(18) అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బీసీ ప్రజాసంఘాల నేతలు మండల కేంద్రమైన నగరంకి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి జరిగిన సంఘటనని విచారించారు. అభం శుభం తెలియని 11 సంవత్సరాల ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన బాలికను మానభంగం చేయటం అత్యంత దుర్మార్గం అని ఎరుకుల సామాజిక వర్గ%శీ% అంటే సమాజంలొ చిన్నచూపు ఉందని ఈ ఆధునిక సమాజంలో సరైన విధానం కాదని బిసి ప్రజాసంఘ నేతలు తెలిపారు. దేవరకొండ శ్రీనివాసరావు రమణ దంపతులకు ముగ్గురు కుమార్తెలని పెద్ద కుమార్తె అన్యాయాన్ని గురైందని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీయాక్ట్ ననుసరించి మరకా వినయ్ ని కఠినం గా శిక్షించాలని బాధిత కుటుంబానికి 5 ఎకరాల భూమి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలని ప్రభుత్వం వెంటనే ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, పిల్లలకి విద్యాపరంగా రెసిడెన్షియల్ స్కూల్లో ప్రభుత్వం చదివించాలని ప్రజాసంఘాల నేతలు ప్రభుత్వాన్ని నేడు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.మహిళలపై బాలికలపై ఇలాంటి అత్యాచారాలు దాడులు జరగ కుండా ప్రభుత్వం ప్రతిష్టమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను అమలు చేయాలని కోరారు. ఈ సంఘటనలో బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జి ఆర్ భగత్ సింగ్ బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు రజకజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు ఎరుకల సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు ఊసవరపు వెంకటేశ్వర్లు వున్నారు.

## నేటి నుండి క్రైస్తవుల 40 రోజులు ఉపవాస దీక్షలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని అన్ని చర్చలలో నేటి నుండి గుడ్ ఫ్రైడే వరకు 40 రోజులు ఉపవాస ప్రార్థనలు ఆ చర్చిల పాస్టర్లు, ఫాదర్లు దైవ సేవకుల ఆధ్వర్యంలో ఉపవాస ప్రార్థనలు జరుగుతాయి. భస్మ బుధవారం నుండి క్రైస్తవులు ఉపవాసాలు ఉంటూ గుడ్ ఫ్రైడే రోజున మధ్యాహ్నం తరువాత ఉపవాసాలు విరమింప చేస్తారు. ఆర్ సి ఎం చర్చలలో క్రైస్తవులు మేరీమాత మాలలు ధరించి ఉపవాసం ఉంటారు. 40 రోజులు మాలలు ధరించిన వారు, ఉపవాసం ఉన్నవారు ప్రతిరోజు ప్రార్థనలకు హాజరై, దేవునికి దగ్గరగా దైవ సేవకుల సందేశం వింటూ గుడ్ ఫ్రైడే తర్వాత బాప్తీసాలు పొందుతారు. లూథరన్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, ఆర్ సి ఎం చర్చి, పలు చర్చల్లో 40 రోజులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించటం జరుగుతుంది.

## వినుకొండ పట్టణ ప్రజలు సహకరించాలి కమిషనర్



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని హెూల్ సేల్ వ్యాపారులతో మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెూల్ సేల్ వ్యాపారులు ఆల్టర్నేటివ్ ప్లాస్టిక్, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్స్ జ్యూట్ బ్యాగ్స్ క్లాత్ బ్యాగ్స్ను సమకూర్చుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేసి పురపాలక సంఘానికి సహకరించాలన్నారు.

## వెండి కార్మికుడు అదృశ్యంపై కేసు

**తెనాలి, మేజర్ న్యూస్ :** వెండి కార్మికుడు అదశ్యమవడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కాకినాడ జిల్లాకు చెందిన 33 ఏళ్ల చలుమూరి వీరశంకర్ వెండి పనులలు చేసుకుంటూ తెనాలి షరాఫ్ బజార్లో తన చెల్లి, బావలతో కలసి ఉంటున్నాడు. సమవారం ఉదయం ఇంటి నుండి వెళ్లిన అతను తిరిగి రాలేదు. తండ్రి గంగునాయుడు పోలీసులను మంగళవారం ఆశ్రయించగా వన్టౌన్ పోలీసులు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 10 లోపు మొండి బకాయిలను చెల్లించాలి

### పన్ను బకాయిదారుల ఆస్తుల సీజ్ చేస్తాం - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగరపాలక సంస్థ మేజర్ న్యూస్:** గుంటూరు నగర పాలక సంస్థకు దీర్ఘకాలికంగా, మొండి బకాయిలున్న ఆస్తి పన్ను యజమానులకు పన్ను చెల్లింపునకు ఈ నెల 10 వరకు మాత్రమె ఆఖరి గడువు, బకాయిదారులు ఆస్తి పన్ను బకాయిలను, ప్రస్తుత సంవత్సరపు పన్నును వెంటనే చెల్లించాలని లేనిచో 11 నుండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేయుట జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. మంగళవారం కమీషనర్ తమ ఛాంబర్ నందు రెవిన్యూ వసూళ్ళ పై రెవిన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, డిప్యూటి కమిషనర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సదరు సమావేశం నందు రెవిన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్ల వారీగా రెవిన్యూ వసూళ్ళ పై సమీక్షించి, అధిక మొత్తంలో బకాయిలు ఉండుట గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 - 2025 ఆర్థిక సంవత్సరం ముగింపు వస్తున్నప్పటికీని ప్రస్తుత సంవత్సమే కాకుండా దీర్ఘకాలిక బకాయిలు ఉండుట పై డిప్యూటి కమిషనర్ అధికారి స్థాయిలో పన్ను వసూళ్ళకు హాజరై బకాయిలు వసూళ్లు చేయాలని గత సమావేశంలోనే ఆదేశించడమైనదని, బకాయిదారులు



చెల్లించే దాకా వేచి చూడాల్సిన అవసరం లేదని, మొండి బకాయిదారులకు పన్ను చెల్లింపునకు ఈ నెల 10 వరకు మాత్రమె గడువు ఇవ్వడం జరుగుతుందని, అనేక పర్యాయాలు చెప్పినప్పటికిని పన్ను చెల్లించని యజమానుల ఆస్తి సీజ్ చేయుటయే కాక బకాయిదారుల జాబితాలను బహిరంగ ప్రదేశాలలో బ్యానర్ల ద్వారా ప్రచురించుట జరుగుతుందన్నారు. నిర్దేశిత గడువు దాటిన పిదప రెవిన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు మరియు డిప్యూటి కమిషనర్లు బృందాలుగా ఏర్పడి, బకాయిదారుల ఆస్తులను సీజ్ చేయాలని ఆదేశించారు. బకాయిదారుల నీటి కుళాయిలను, డ్రైన్ కనెక్షన్లు, అత్యవసర సేవలు నిలిపుదల చేయాలన్నారు. అప్పటికి స్పందించక పోతే బకాయిదారులకు ఆస్తుల జప్తుకు నోటీసు జారీ చేయాలన్నారు. సందర్భంగా కమిషనర్ ప్రజలను ద్దేశించి మాట్లాడుతూ, నగర పాలక సంస్థకు ప్రస్తుత సంవత్సరంతో పాటు బకాయిలున్న ఆస్తి యజమానులు తమ ఆస్తి, ఖాళీ స్థల, నీటి కుళాయి చార్జీలను నిర్దేశిత గడువు ఈ నెల 10 లోపు చెల్లించాలన్నారు. 11 నుండి బకాయిదారుల పై నగర పాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. మార్చి నెలలో సెలవు రోజుల్లో కుడా క్యాష్ కౌంటర్లు యధావిధిగా పని చేస్తాయని, పన్నులను జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా ఆన్లైన్ ద్వారా cdma.ap.gov.in నందు మరియు చెక్కులు మరియు డి డి ల ద్వారా చెల్లించవచ్చున్నారు. మార్చి నెలలో ఆస్తి పన్ను పై వడ్డీ మాఫీ కోసం వేచి చూడకుండా పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సదరు సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్లు డి. శ్రీనివాసరావు, సి. హెచ్ శ్రీనివాసరావు, టి. వెంకటకృష్ణయ్య, ఆర్.ఓ లు మదన్ గోపాల్, రవికిరణ్ రెడ్డి, సాదిక్ బాషా, రెహమాన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# రోడ్ల పక్కన, డ్రైన్లలో చేస్తే భారీ అపరాధ రుసుం విధిస్తాం

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సెప్టిక్ ట్యాంకర్లు తప్పనిసరిగా ఫీకల్ స్లెడ్జి ని నగరపాలక సంస్థ ఫీకల్ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లోనే అన్ లోడ్ చేయాలని, రోడ్ల పక్కన, డ్రైన్లలో చేస్తే భారీ అపరాధ రుసుం విధిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ సుద్దపల్లి డొంక రోడ్ లోని జిఎంసి ఎఫ్ఎస్టీపిని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎఫ్ఎస్టీపి సామర్థ్యం, ప్రతి రోజు వస్తున్న ట్రిప్పుల వివరాలు అడిగి తెలుసుకొని మాట్లాడుతూ



నగరపాలక సంస్థ పరిధిలో మల వ్యర్ధాలను రోడ్ల పక్కన, డ్రైన్లలో వేయడం వలన ప్రజారోగ్యానికి ప్రమాదమని, అందుకు పరిష్కారంగా ఎఫ్ఎస్టీపిని నిర్మాణం చేశామన్నారు. సెప్టిక్ ట్యాంకర్ల యజమానులు తప్పనిసరిగా ఇళ్లల్లోని సెప్టిక్ ట్యాంక్ ల నుండి తోడిన వ్యర్ధాలను నగరపాలక సంస్థ ఎఫ్ఎస్టీపికే తీసుకొచ్చి ట్రీట్మెంట్ జరిగేలా సహకరించాలన్నారు. అలా కాకుండా రోడ్ల పక్కన, డ్రైన్లలో వేస్తే ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా నగరపాలక సంస్థకు సహకరించా లన్నారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ నాగభూషణం, ఏఈ రవి కిరణ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జోసిల్లో ఘనంగా ప్రారంభమైన 54 వ జాతీయ భద్రత వారోత్సవాలు

**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** మేడికొండూరు మండల పరిధిలోని డోకిపర్రు గ్రామ పరిధిలో గల జోసిల్ కర్మాగారంలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రతి సంవత్సరం మార్చి నాలుగో తారీఖు నుండి పదోవ తారీకు వరకు జాతీయ భద్రత వారోత్సవాలు జరుగుతుంటాయి. దీనిలో భాగంగా జోసిల్ కర్మాగారంలో మంగళవారం నుంచి ఈనెల పదోవ తారీకు వరకు భద్రతా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ సెక్రటరీ మరియు డీజీఎం కోటా రఘురాం తెలిపారు. వారోత్సవాలలో



భాగంగా మంగళవారం భద్రత జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు భద్రతా ప్రమాణాలను పాటించాలని కోరారు.భద్రతా వారోత్సవాలలో భాగంగా సంస్థలో పనిచేయుచున్న కార్మికులకు, ఉద్యోగస్తులకు పలు రకాల పోటీలను నిర్వహించి ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు వివరించారు. అదేవిధంగా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు భద్రత పై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అడ్వైజర్లు రామినేని బెనర్జీ బాబు, యడ్లపాటి భాను ప్రసాద్ సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సచివాలయ కార్యదర్శులు పని వేళల్లో సచివాలయంలో ఉండాలి : కమిషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ మేజర్ న్యూస్ :** నగరంలోని వార్డ్ సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయ పాలన పాటిస్తూ పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీదనంతో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ శ్యామల నగర్ లోని 99, 100, 101, 102, 103, 104 వార్డ్ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కమిషనర్ తొలుత హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి సచివాలయ కార్యదర్శుల హాజరు సక్రమంగా లేకపోవడం, పని వేళల్లో మూవ్మెంట్ రిజిస్ట్రర్ లో నోట్ చేయకుండా వెళ్ళడం గమనించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుండి వార్డ్ సచివాలయాలు ఆకస్మిక తనిఖీలు చేస్తామని, కార్యదర్శులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యదర్శులు స్థానిక సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి సచివాలయం పరిధిలోనే చర్యలు తీసుకోవాలని, అప్పుడే సిబ్బంది స్థానికులకు సత్సంబంధాలు ఉంటాయన్నారు. అలాగే ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు సచివాలయంలో కార్యదర్శులు అందరూ అందుబాటులో ఉండి, ప్రజల నుండి అందే అర్జీలను తీసుకోవాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రజల సర్వీస్ రిక్వెస్ట్ లు పెరగాలన్నారు. వివిధ ప్రభుత్వ సర్వీసులు, సర్వేలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. సచివాలయం పరిధిలో ఇంటి, కుళాయి పన్నులను నూరు శాతం వసూళ్లు చేయడంలో కార్యదర్శులు సంయుక్త కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యదర్శి తమ విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

# మహిళ అభ్యున్నతికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వం

**తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వం మహిళల రక్షణ కోసమంటూ దిశా చట్టం... దిశా యాప్ లని చెప్పి పోలీసు స్టేషన్లకు కొన్ని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుచేసి నిరుపయోగపరిచింద తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా జాహ్నవి మంగళవారం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మహిళల మీద హత్యలు... అత్యాచారాలు ఎక్కువ జరిగాయని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళల రక్షణ కోసం ఒక కొత్త ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చి హెూమ్ డిపార్ట్మెంట్ దగ్గర నుంచి పోలీసు వ్యవస్థ మొత్తం మహిళా రక్షణ కోసం మహిళా అభ్యున్నతి కొరకు పనిచేయడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఈ ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వం అధికార దాహంతో ప్రజలను మభ్యపరిచి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన గత వైసీపీ ప్రభుత్వం ధన దాహంతో స్వర్ణాంధ్రప్రదేశ్ గా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మార్చిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి మీద రాష్ట్ర వ్యాప్తంగా ఉక్కు పాదం మోపిందని పేర్కొన్నారు. విద్యార్థులను వారి జీవితాలను డ్రగ్స్ బారి నుండి కాపాడి నో డ్రగ్స్ బ్రో అనే కొత్త నినాదాన్ని తెర మీదకు తీసుకొని వచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజల జీవితాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని కొనియాడారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు జేజేలు పలుకుతుంటే వైసీపీ ఓర్వలేక పోతుందన్నారు. రాజకీయ విలువలను గాలికి వదిలేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజల జీవితాలను గత వైసీపీ ప్రభుత్వం తారుమారు చేసిందని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కోట్ల రూపాయల సంపాదన ధ్యేయంగా రాష్ట్ర ప్రజల జీవితాన్ని అస్తవ్యస్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటివరకు వీటన్నిటిని గమనించి కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీని ఇచ్చారని తెలిపారు. అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపించే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అప్పగించారని మానుకొండ జాహ్నవి తెలియజేశారు.

# మహిళా దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించండి



**జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో మహిళా దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో మహిళా దినోత్సవ వారోత్సవాలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారోత్సవాల నిర్వహణ నోడల్ అధికారిగా ఐసీడీఎస్ పీడీ ఉమదేవిని నియమించారు. మార్చి 6న జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీల నిర్వహిస్తామన్నారు. అన్ని శాఖలు వారీగా మహిళా ఉద్యోగినులు, ఆయా శాఖలు సేవలు అందించే మహిళా ఉద్యోగులను తగిన రీతిలో గౌరవించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, డీఎఫ్ఓ కృష్ణ ప్రియ, ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ చిప్‌లతో మోసాలు..?

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేశారు. నేరానికి అలవాటు పడిన వ్యక్తి మళ్లీ చేయడనే పద్ధతి ఎక్కడ లేదు. ఈజీ మనీ సంపాదించడానికి అలవాటు పడిన వ్యక్తులు మళ్లీ మళ్లీ ఆ వైపు గానే మోసాలకు పాల్పడతారని చరిత్ర చెబుతున్న సత్యం. ఈ క్రమంలో పెట్రోల్ బంకులలో దొంగ చాటుగా చిప్ లు అమర్చే విధానానికి మళ్లీ తల లేపారని గుసగుసలు గుంటూరు నగరంలో వినిపిస్తున్నాయి . అలాగే పల్నాడు జిల్లా కేంద్రంగా ఉందా నరసరావుపేట లను ఆ పద్ధతి కొనసాగుతుందని వినికిడి.

ఉమ్మడి గుంటూరు, పల్నాడు జిల్లాలలో ఉన్న కొన్ని పెట్రోలు బంకుల్లో యాజమాన్యం, సిబ్బంది మాయాజాలానికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పెట్రోల్ బంకుల అసోసియేషన్ మాటున కొందరు నాయకులు వారికి సంబంధించిన పెట్రోల్ బంకులలో అక్రమాలు పాల్పడుతున్నారని గతంలో జరిగిన పలు సంఘటనలు ద్రవీకరిస్తున్నాయి. అయినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో అప్పట్లో అధికారులు విఫలమయ్యారు. కారుకుంద పెట్రోల్ ట్యాంకు కెపాసిటీ మించి ఆయిల్ కొట్టి బిల్లు చేతిలో పెట్టడంతో సదరు వాహనదారుడు అవ్వక్కయ్యారు. ట్యాంక్ కెపాసిని మించి ఆయిల్ ఎలా కొట్టారంటూ ఎదురు ప్రశ్నించడం అతనివంతయింది. ఈ విధంగా వినియోగదారు లను పెద్ద ఎత్తున పెట్రోల్ బంకుల నిర్వాహకులు దోచుకుంటున్నారు.

**ప్రతి 10 లీటర్లకు ఒక లీటరు హుష్..**

పెట్రోలు పంపుల్లో ఎలక్ట్రానిక్ చిప్లను అమర్చడం ద్వారా డిస్ప్లేమదర్ బోర్డుల ట్యాంపరింగ్తో మోసాలకు పాల్పడే అవకాశం. ఈ చర్యలకు పాల్పడటం ద్వారా పెట్రోలు పంపులోని ఇంధన ప్రవాహానికి అంతరాయం కలిగించేలా ఒరిజినల్ సర్క్యూట్ను మళ్లించి ప్రతి పది లీటర్లకు ఒక లీటర్ డీలర్కు మిగులు ప్రయోజనం కలిగేలా మోసాలకు పాల్పడు తున్నారు. ఈనేపథ్యంలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందినప్పుడు మాత్రమే నామమాత్రంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో పాటు నిత్యం పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టడంతో పాటు నిత్యవసరాల చట్టం అమలు చేయాల్సిన అధికారులు కూడా ఆ వైపుగా కన్నీటి చూడటం లేదు. కనీసం తనిఖీలతో చర్యలు చేపడుతున్నట్లుగా ప్రచారమూ చేసుకోవడం లేదు.

**ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలోని పెట్రోలు బంకుల్లో విజిలెన్స్ తనిఖీలు**

విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ విభాగం ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 45 పె ట్రోలు బంకుల్లో నిఘా ఉంచి ఇట్టి మోసాలకు సంబంధించిన పక్కా సమాచారం సేకరించింది. దీంతో విజిలెన్స్ డీజీ, ఆదేశాలతో విజిలెన్స్, పౌరసరఫరాలు, తూనికలు కొలతల విభాగాల అధికారులు మూడు యూనిట్ల పరిధిలో ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు సోమవారం కూడా జరిగినట్లుగా సమాచారం. సుమారు 25 బంకుల్లో 5 బృందాలు సోదాలు జరిపారు. లీగల్ మెట్రాలజీ కింద 2 కేసులు నమోదు చేశారు. రూ.32.77 లక్షలు విలువైన పెట్రోల్, 14.85 లీటర్ల డీజిల్, 561 లీటర్ల 2టీ ఆయిల్ ను సీజ్ చేయగా.. కర్నూలులో ఒక బంక్ అధికారులు 25వేల రూపాయలు జరిమానా విధించారు. తనిఖీల్లో పల్సర్ బోర్డుల ట్యాంపరింగ్ ను విజి లెన్స్ అధికారులు గుర్తించారు. ఆత్మకూర్లో 1, బంకుల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని యాజమాన్యాలను విజిలెన్స్ డీజీ హరీష్ కుమార్ గుప్తా ఈ నంద ర్భంగా హెచ్చరించారు. ఈ సోదాలు క్రమంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో పెట్రోల్ బంక్లో విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయగా అక్కడి యజమానులు కర్నూలు జిల్లాలోని పలువురికి సమాచారం అందించారు. దీంతో జిల్లాలోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పెట్రోల్ బంక్ యజమానులు అప్రమత్తమైనట్లు తెలిసింది.

**ఉమ్మడి గుంటూరు జిల్లాలో విజిలెన్స్ అధికారులు ఎక్కడ...?**

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలను కలిపి ఉమ్మడి జిల్లాగా పరిగణించిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎప్పటికప్పుడు మూడు జిల్లాలను పర్యవేక్షిస్తూ ఉంటారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అంశంలో తూనికలు కొలతల శాఖ అధికారులతో పాటు, సివిల్ సప్లై అధికారులు కూడా పర్యవేక్షణ బాధ్యతలను కలిగి ఉన్నారు. ఈ రెండు జిల్లాలలో కూటమినేతల కంసన్నలోనే అన్ని వ్యాపార సంస్థలు వ్యాపారాలను చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక సివిల్ సప్లైస్ విభాగానికి మంత్రిగా ఉన్న నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో తొలినాళ్లలో హడావుడిగా పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై ఊగిపోయారు. ఆకస్మిక దాడులు నిర్వహించారు. కేసులు నమోదు చేశారు. ప్రత్యేక బృందాలను నియమించారు. సాక్షాత్తు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పిడిఎస్ అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాలని ఒకానొక దశలో కేంద్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసిన పరిస్థితులు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయి. సివిల్ సప్లైస్ శాఖలో పిడిఎస్ రైస్ మినహా మరే విభాగాన్ని కదిలించిన పాపాన పోలేదు. కేసులో నమోదు చేయలేదు. తనిఖీలు చేపట్టలేదు. మళ్లీ అటువంటి దాడులు చేస్తారో లేదో కూడా తెలీని పరిస్థితి మంత్రి ఇలాఖాగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉంది. మళ్లీ దాడులకు ఉపక్రమించి మోసపోతున్న ప్రజలను కాపాడతారోలేక వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తారో వేచి చూద్దాం.

## వేగవంతమైన శంకరవిలాస్ ఆర్.ఓ.బి నిర్మాణ విస్తరణ పనులు



**గుంటూరు నగరపాలక సంస్థ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో పెరిగిన ట్రాఫిక్ నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరంలోని శంకర్ విలాస్ ఆర్.ఓ.బి నిర్మించుటకు ఇప్పటికే అనుమతులు మంజూరయ్యాయని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా నగర పాలక సంస్థ తరుపున చేపట్టవలసిన రోడ్డు విస్తరణ పనులు వేగంగా చేపడుతున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం జిఎంసి పట్టణ ప్రణాళిక అధికారుల ఆధ్వర్యంలో హిందూ కాలేజి నుండి ఏసి కాలేజి వరకు ఏఈఎల్సీ, ప్రభుత్వ భవనాలు, అరండల్ పేట 2వ లైన్ నుండి 10వ లైన్ వరకు ప్రైవేట్ భవనాలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులకై నిమిత్తము చేపట్టిన రోడ్డు విస్తరణ పనులలో భాగముగా మొత్తము 134 ఆస్థులలో బ్రాడీపేట అరండల్ పేటలకు సంబంధించిన 99 భవన యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, 14 ప్రభుత్వ భవనాలకు, 21 మిషనరీ ఆస్తులకు రోడ్డు విస్తరణకు గాను నోటీసులు అందజేశామని తెలియచేశారు. విస్తరణలో మార్కింగ్ ప్రకారం వారి ఆస్తి విలువను బట్టి భవన యజమానులకు కోల్పోయిన భవనాలకు నష్టపరిహారం, స్థలము విలువనకు 4 రెట్లు విలువైన టి.డిఆర్ బాండ్లను అందిస్తామని తెలిపారు. కావున ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికావద్దని, నగర అభివృద్ధికి చేపడుతున్నరోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించవలసినదిగా కోరారు.

## ఆలపాటికి ధృవీకరణ పత్రం అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు ధ్రువీకరణ పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై పట్టభద్రులు ఉంచిన విశ్వసాన్ని నిలుపుకుంటాం : పవన్ కళ్యాణ్ వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం – కూటమి ప్రభుత్వంపై ఎంత నమ్మకంపెట్టుకున్నారో అర్థమైంది. ఈ ఎన్నికల్లో గెలిచిన పేరాబత్తుల రాజశేఖరం ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు . గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థనే కాదు యువత ఆకాంక్షలను సైతం ఛిన్నాభిన్నం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో కూడిన దార్శనిక పాలనతో అన్ని పరిస్థితులనూ చక్కదిద్దుకొంటూ వస్తున్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర అభివృద్ధికి ఇతోధికంగా సహకరిస్తున్నారు. కేంద్రం అండదండలతో– అభివృద్ధి, సంక్షేమం సమంగా చూస్తూ రాష్ట్రంలో చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. ఈ ఎన్నికల తీర్పు ద్వారా కూటమి ప్రభుత్వం పట్టభద్రులు, మేధావులు ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకుంటామన్నారు.

## ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం వరం

**బీజేపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్**



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పథకం ప్రజలకు వరం అని బీజేపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ అభిప్రాయపడ్డారు. కేంద్ర రోడ్డు, రవాణా, హైవే శాఖ మంత్రి నితిన్ గట్కరీ విడుదల చేసిన ప్రకటనపై ఆయన మంగళవారం స్పందించారు. ఈ పథకం కింద ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులు గరిష్టంగా రూ 1.50 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా విస్తరించడం హర్షించదగిన విషయం అన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయే వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియాను అందిస్తారని చెప్పారు. ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం కోసం ఆస్పత్రులకు తరలించే గుడ్ సమ్మరిటన్ల రివార్డు మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ. 25 వేలకు పెంచుతున్నట్లు మంత్రి తెలిపారని పేర్కొన్నారు.

# రాష్ట్ర విధ్వంసం, దోపిడీ పునాదులపై లక్షల కోట్లకు జగన్ : చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని లూటీ చేసిన సంపదతో జగన్ లక్షల కోట్ల రూపాయలకు పడగలెత్తారని ధ్వజమెత్తారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎన్నికల అఫిడవిట్ల ప్రకారమే 2004లో కేవలం రూ.2 కోట్ల ఆస్తులున్న వ్యక్తి ఇప్పుడు 50 కంపెనీలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలా అధిపతి అయ్యారని, ఇంత సంపద ఎలా వచ్చిందని ప్రశ్నించారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరో ధ్యాస లేకుండా సంపద సృష్టి ఊసు లేకుండా రాష్ట్రాన్ని దివాళా తీయించిన వ్యక్తి జగన్ అని మండి పడ్డారాయన. రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మంగళవారం తన ప్రసంగంలో ఈ మేరకు జగన్‌పై నిప్పులు చెరిగారు చీఫ్‌విప్ జీవీ . రాష్ట్రాన్ని రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని, కాంట్రాక్టర్లకు రూ. లక్షా 40వేల కోట్లు పెం డింగ్ పెట్టారని ఆ డబ్బంతా ఏం చేశారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల మొదలు కోడిగుడ్లు, చిక్కీల వరకు వేలు, వందల కోట్లు పెండింగ్ పెట్టారని వాపోయారు. సంక్షేమానికి 2.7 లక్షల కోర్చు పెట్టామన్నారు సరే... తెచ్చిన అప్పుల్లో మిగిలిన డబ్బులు ఏమయ్యాయో చెప్పాలన్నారు. జగన్ చేసిన అప్పుల ఫలితంగా అసలు వడ్డీకి కలిపి ఏడాదికి రూ. 60 వేల కోట్లు కట్టాల్సి వస్తోందని, ఎక్కడ రాష్ట్రానికి అప్పులు పుట్టని పరిస్థితులు తెచ్చారన్నారు. అలాంటి విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేసేలా బడ్జెట్ పెట్టడం అభినందనీయం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చేయూతనిచ్చేలా, రైతేరాజు అన్న మాటను నిజం చేసేలా కేటాయింపులు చేశారన్నారు. 5ఏళ్ల వైకాపా పాలనలో ప్రాజెక్టులన్నీ అటకెక్కాయని, కూటమి వచ్చాకే మళ్లీ అభివృద్ధిని



పట్టాలెక్కిస్తున్నామన్నారు. అయిదేళ్లు అమరావతిలో తట్ట మట్టి వేయని జగన్ పోలవరాన్ని కూడా అలానే బలిపెట్టాలని చూశారన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు చొరవతో మళ్లీ కేంద్రం నుంచి అమరావతి, పోలవరానికి నిధులు తీసుకు వచ్చి పనులు ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. రహదారులపై గుంతలు పూడ్చడం 80% పూర్తయిందన్న జీవీ అవే పనులు వైకాపా హయాంలో ఎందుకుచేయలేదో చెప్పాలన్నారు. వైకాపా 5 ఏళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన లక్షా 14వేల కోట్లు పక్కదారి పట్టించడం దుర్మార్గమన్నారు. మూలధన వ్యయం మాట పట్టక అప్పులు పెంచి రాష్ట్రాన్ని దివాళా తీయించారని మండిపడ్డారు. చివరకు ఆస్తులు తాకట్టు పెట్టారను గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో కూటమి వచ్చాక తిరిగి మూలధన వ్యయం పెచారని, విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం శుభపరిణామంగా పేర్కొన్నారు. 5ఏళ్ల వైకాపా పాలనలో పిల్లలు చదువుకోవడానికి కనీస వసతుల్లేకుండా చేశారని, బీసీ, ఎస్సీ హాస్టళ్ల ను గాలికి వదిలేశారన్న జీవీ జగన్ జల్సాలకు మాత్రం వందల వేల కోట్లు దుబారా చేశారని ఆవే దన వ్యక్తం చేశారుపెన్ను, పేపర్లకు రూ.9.74కోట్లు తగలేశారని, ప్యాలెస్‌కు ఇనుప ఫెన్సింగ్ కోసం 12.5 కోట్లు ఖర్చు చేశారన్నారు. సర్వేరాళ్ల మీద ఫోటోలు వేసినందుకు 700కోట్లు పెట్టా రని ఆలానే ఫోటోల పిచ్చికి వేల కోట్లు ఖర్చు చేశారు గానీ విద్యార్థుల చదువుల పట్టించుకోలేద న్నారు. నాసిరకం మద్యం వల్ల 35 లక్షల మంది అనారోగ్యంతో ఆస్పత్రుల పాలవడం పట్టించుకోలేదన్నారు. ఇంకా సిగ్గు లేకుండా 30ఏళ్లు ఉంటామంటు న్నారని. 151 నుంచి 11కి పడేసిన బుద్ధి మారలేదన్నారు. ఇంకా ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతున్నారు?

దోచుకోవడం తప్ప ప్రాజెక్టులు పూర్తి చేద్దాం, రైతులకు నీళ్లు ఇద్దామని ఏరోజైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నాం. నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని వడివడిగా అడుగులు వేస్తున్నామన్నారు. తిరిగి దేశంలోనే వ్యవసా యాన్ని నంబర్-1 చేయాలని సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో శాంతిభద్రతలు తిరిగి అదుపులోకి వచ్చాయని, ప్రజల ధనమానప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు. లోకేష్ విద్యామంత్రి అయ్యాక మళ్లీ నాణ్యమైన విద్యకు ప్రభుత్వ బడులను కేరాఫ్‌గా మార్చాలని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జీవో 117 రద్దు చేసి ప్రభుత్వ బడులకు తిరిగి ప్రాణం ఇచ్చారన్నారు. టాప్-100 విశ్వవిద్యాలయాల్లో ఏపీ నుంచి కూడా ఉండాలని మంత్రి లోకేష్ ప్రయత్నం చేస్తున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు.

## ఆలపాటి రాజాకు వినుకొండ టీడీపీ నేతల అభినందనలు



**వినుకొండ మేజర్ న్యూస్**

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో రికార్డుస్థాయిలో అధిక్యంతో భారీ విజయం సాధించిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు. ప్రత్యర్థులు ఎవరికీ అందనిరీతిలో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం గుంటూరు లక్ష్మీపురంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు పంచుమర్తి భూపతిరావు, డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవరావు, సీనియర్ మేనేజర్ జీవీ రమణారావు, మేనేజర్ రమేష్, దిలీప్ కుమార్, తదితరులు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి

**తెనాలి, మేజర్ న్యూస్**

స్థానిక నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను సత్వర నమోదు చేసి, పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థములను తప్పక తీసుకోవాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా అందించాలని ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు. డిపిఎమ్ఓ జంగం శ్యామ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను సత్వరమే గుర్తించి వారికి చికిత్స అందించే విధంగా తోడ్పడాలన్నారు. తెనాలి మలేరియా సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ నీటి నిల్వలు లేకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించాలని, నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వాలు అభివృద్ధి చెందకుండా మడ్డి ఆయిల్ కానీ వాడిన వంట నూనెను కానీ పిచికారి చేసినట్లయితే దోమల అభివృద్ధి నివారించవచ్చునని తెలియజేశారు.దోమల వలన



మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా, మెదడువాపు వ్యాధులు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత, ఏఎన్ఎంలు తులసి, సుమతి, భువనేశ్వరి, అక్కమ్మ, జంషద్ బేగం, కొండమ్మ, నాగేశ్వరమ్మ ఆశా కార్యకర్తలు రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించటంపై దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ హర్షం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

ఉమ్మడి. కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలోఆలపాటి రాజేందర్ ప్రసాద్ భారీ విజయం సాధించటంతో దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ నేతలు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కే.సం నే.ని శ్రీ అనిత, గూడూరు వెంకటరావు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, వాసిరెడ్డి శ్రీనివాసరావు పసుపులేటి శ్రీనివాసరావు వల్లూరు నరసింహారావు, గరిక శ్రీనివాసరావు కే. సంనేని వాసుబాబు దేవరపల్లి చంటి ఉన్నం ఝాన్సీరాణి తో పాటు పలువురు పార్టీ కార్య



కర్తలు అభిమానులు పాల్గొని. ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

## ఇంటి పన్ను 100% వసూలు చేయాలి - ఎంపీడీవో

**మాచవరం, మేజర్ న్యూస్**

మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు 100% ఇంటి పన్ను వసూలు చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో డి వెంగళరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 10 షెడ్లు సంపద ఉత్పత్తి తయారు కేంద్రాలు ఉన్నాయి అని ఆయన అన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్లాప్ మిత్రుల





ద్వారా గ్రామాల్లోని చెత్తను డంపింగ్ యార్డుకు ట్రాక్టర్ల ద్వారా రిక్షాల ద్వారా తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు. అధికారులు సర్పంచులు గ్రామాల్లో పారిశుధ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ వహించవలయునన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా కొల్లి బ్రహ్మయ్య జన్మదిన వేడుకలు పాల్గొన్న డా.ఆదిత్య



**నరసరావుపేట,మేజర్ న్యూస్:**

నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నరసరావుపేట తెలుగు దేశం పార్టీ యువనాయకులు డా.చదలవాడ ఆదిత్య పాల్గొని కేక్ కట్ చేసి కొల్లి బ్రహ్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు కొల్లి బ్రహ్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

### ఏవో సుగుణా బేగం





నూజెండ్ల మేజర్ న్యూస్:- రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం షేక్ అన్నారు. మండలంలోని చింతలచెరువు రైతు సేవా కేంద్రాలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని ఆమె పర్యేక్షించారు. రైతులందరూ సామూహికంగా ఒకేసారి ఎలుకల నివారణకు బ్రోమోడయోలిన్ మందు వినియోగించడం వలన వాటిని నివారించుకోవచ్చునని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలిన్ మందును వంద శాతం రాయితీ పై సరఫరా చేయడం జరుగతుందన్నారు. బ్రోమోడయోలిన్ విషపు ఎర వాడేటప్పుడు విషం కలపని ఎర ద్వారా ఎలుకలను మచ్చిక చేయనవసరం లేదన్నారు. గట్లపై గడ్డి కలుపు లేకుండా శుభ్రపరచుకోవాలన్నారు. గట్ల సంఖ్యను పరిమాణాన్ని వీలయినంత వరకు తగ్గించడం ద్వారా ఎలుకల నివాస స్థావరాలను తగ్గించవచ్చు అన్నారు. ఒక్కొక్కరుగా మందు పెడితే ఎలుకలు పక్క పొలంలోకి వలస వెళ్లి, మందు ప్రభావం తగ్గాక తిరిగి వచ్చి పంట నష్టం కలిగిస్తాయన్నారు. ఎలుకల మందు కలిపిన నూకలను పేపర్ లో చిన్న చిన్న పొట్లాలుగా కట్టి ఎలుకల సజీవ బొరియలలో వేసి, బొరియలను మట్టితో పూడ్చి పెట్టాలన్నారు. మందు తిన్న ఎలుకలు రక్తం గడ్డకట్టి కదలలేని స్థితికి చేరి చనిపోతాయని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వై.గోపి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత బ్రహ్మయ్య జన్మదిన వేడుకుల్లో ఎమ్మెల్యే తనయుడు

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్**



నరసరావుపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, శ్రీ కృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ ఆఫీసులో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తనయుడు, యువ నాయకుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య పాల్గొన్నారు. ముందుగా కూటమి నేతలు, పార్టీ శ్రేణులతో కలిసి బ్రహ్మయ్య కేక్ కట్ చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం, విద్యార్థులు బ్రహ్మయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు అభినందనలు తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.

# మహిళలే సృష్టికి మూల కారణం : సిడిపిఓ బి.అరుణ





ఈపూరు మేజర్ న్యూస్ :- మహిళలే సృష్టికి మూల కారణమని వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహాగొప్పదని,మహిళలను గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడిపై వుందని సిడిపిఓ బి అరుణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ఈపూరు మార్కెట్ యార్డు నందు మంగళవారం మహిళల పై అవగాహన కార్యక్రమాన్ని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో న్యూట్రిషన్ యోగ మిల్లెట్స్ హెల్త్ డైట్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముప్పాళ్ళ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ నవీన్ హాజరై బ్యాలెన్స్ డైట్ న్యూట్రిషన్ ఫుడ్ శరీరం గ్రహించగలిగిన ఆహార పదార్థాలు ఆహార వినియోగం ఆహార సమయపాలన వంటి విషయాలు గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అనంతరం సిడిపిఓ బి అరుణ మాట్లాడుతూ సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలను గుర్తించి సంబంధిత మహిళలకు చేయూతనందించి స్వశక్తితో ఎదిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,స్త్రీ పారిశ్రామికవేత్తగా రాణిస్తే వేలాది మంది మహిళలను భాగస్వామ్యం చేయడమే కాకుండా సంబంధిత మహిళలు ఆర్థికంగా నిలుదొక్కునేటట్లు చేయొచ్చని, స్త్రీ పురుష తారతమ్యం లేకుండా పిల్లలను మంచిగా చదివించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజాన్ని ముందుకు నడిపించే స్థాయికి తీసుకురావాలన్న ఆలోచన తల్లిదండ్రుల్లో ఉండాలని, మహిళ సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. యోగ ఉపాధ్యాయులు యోగ ఆవశ్యకత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కే చిన్నమ్మాయి వి శ్రీదేవి కె రాజ్యలక్ష్మి ఎస్.కె మస్తాన్ బి ఆర్ పద్మజారాణి అంగన్వాడీలు పాల్గొన్నారు.

# గాలికుంటు నివారణకు పశు వైద్య శిబిరాలు







నూజెండ్ల మేజర్ న్యూస్:-మండలంలోని అయినవోలు, ముక్కెళ్లపాడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పశు వైద్య శిబిరాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ డీవీ శివాజీ తెలిపారు. ఈ టీకాలు నాలుగు మాసాల దూడల వయసు నుంచి అన్ని వయసు గల పశువులకు వేసుకోవచ్చని అన్నారు.మూడు మాసాలు లోపల దూడలకి అనారోగ్యం పశువులకు, నిండు చూడుతో ఉన్న వాటికి వేయకూడదని చెప్పారు. చల్లని వాతావరణంలో ఉదయం 6:30 గంటల ప్రాంతంలో ఈటీకాలు వేయడం ప్రారంభించాలని, టీకాలు వేశాక ఆరుబయట మేపుకు తీసుకువెళ్లకూడదని అన్నారు. గాలికుంటు వ్యాధి వైరస్ వల్ల కలుగుతుందని, చూడి పశువులు తీసుకుపోవటం వంటి లక్షణములు చూపిస్తాయని పశు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము, భారతి, మెర్సీ, హెన్రీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు : ఏవో రామమ్మ

మాచవరం, మేజర్ న్యూస్

మాచవరం మండలం కొత్త గణేషుని పాడు గ్రామం లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం, పొలం పిలుస్తుంది ప్రోగ్రాంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రామమ్మ మాట్లాడుతూ, ఈ సంవత్సరం నుండి వ్యవసాయశాఖ ద్వారా రైతులకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను పారదర్శకంగా మరియు సులభతరంగా చేయడం కోసం వెబ్ లాండ్ లో పొలం కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇస్తున్నట్టు తెలియజేశారు. ఈ సంఖ్య కలిగిన రైతులకు మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే పథకాలు



అయిన పి.యం.కిసాన్, పంట రుణాలపై వడ్డీ రాయితీ, క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ, అన్నదాత సుఖీ భవ, రాయితీ పై యంత్ర పరికరాలు సూక్ష్మ నీటి సేద్య పరికరాలు లబ్ధి చేకూరు తుంది అని తెలియజేశారు. కావున రైతు లందరూ వారి యొక్క గ్రామాల లోని రైతు సేవా కేంద్రం నందు విశిష్ట గుర్తింపు సంఖ్య ను నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

**నమోదు చేసుకొనుటకు**

**1. పొలం పాస్ బుక్ కాపీ 2. ఆధార్ కాపీ 3. ఆధార్ కి లింక్ అయిన ఫోన్**

ఈ పత్రాలు తీసుకుని వచ్చి రైతు సేవా కేంద్రంలో వీలైనంత త్వరగా రైతులందరూ విశిష్ట గుర్తింపు సంఖ్యను పొంది, వ్యవసాయశాఖకు సహకరించ వలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా మాచవరం మండలంలో వరి పంట వేసినటువంటి గ్రామాలన్నింటిలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరిపంట వేసినటువంటి రైతులందరికీ ఎలుకల మందును ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రామమ్మ, వ్యవసాయ సహాయకులు బి.సతీష్, గ్రామ సర్పంచ్లు పల్లా నరేంద్ర, పొందూరి నరసింహా రావు, చల్లగుండ్ల బిక్షమయ్య గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# యువత భవితకు క్రీడలు దోహదం

-జాతీయ క్రీడాకారులను అభినందించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

యువత భవితకు క్రీడలు దోహదపడతాయని, క్రీడలను ప్రోత్సహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ వేదికగా జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకూ జరిగిన 38వ జాతీయ క్రీడల్లో భాగంగా కెనో స్లాలమ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన నగిడి గాయత్రి, 3వ స్థానంలో నిలిచిన డి.చేతన భగవతి, 4వ స్థానంలో నిలిచిన నగిడి రాజేష్ లు మంగళగిరి నియోజకవర్గం కొలనుకొండలోని శాప్ ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడుని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత క్రీడాకారిణి గాయత్రి మాట్లాడుతూ జాతీయ పోటీల్లో బంగారు పతకం సాధించానని, ఈనెల 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ థాయిలాండ్ లో జరిగే ఏషియన్ ఛాంపియన్షిప్ కెనో స్లాలమ్ పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను శాప్ ఛైర్మన్ అభినందిస్తూ సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేయాల్సిన బాధ్యత క్రీడాకారులపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్ఆర్ఐ సెల్ ప్రెసిడెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# యువత ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి

- మంత్రి లోకేష్‌ను కలిసిన నూతన ఎమ్మెల్సీలు రాజా, రాజశేఖర్



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్ మంగళవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలను మంత్రి అభినందించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ. ఈ విజయంతో మనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. రాష్ట్రంలో యువత మనపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చే దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనను కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని లోకేష్ చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో దేవినేని ఉమ, నెట్టెం రఘురాం, ముమ్మిడివరం ఎమ్మెల్యే సుబ్బరాజు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే వర్మ, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు తదితరులు ఉన్నారు.

# నకరికల్లు మండలంలో పొలం పిలుస్తుంది

**నకరికల్లు మేజర్ న్యూస్**

నకరికల్లు మండలంలోని దేచవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కే.దేవదాసు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఐ. మురళి పాల్గొని మాట్లాడుతూ రబీలో 2024- 25 సంవత్సరానికి గాను పల్నాడు జిల్లా వ్యాప్తంగా వరి సాగు చేస్తున్న అన్ని మండలాల్లోనూ 28 వేల హెక్టర్లల విస్తీర్ణం లో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు, ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వము 283 కేజీల బ్రోమోడయోలిన్ 3.5 లక్షల రూపాయల విలువ గల రసాయనిక మందును 100 శాతం పై రాయితీపైన రైతులకు అందజేయడం జరిగిందన్నారు మరియు విషపు ఎరను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఎలుకలు వరి పంట పిలక దశ నుండి చిరుపట్ట దశ లో ఎక్కువ నష్టం చేస్తాయని రైతులకు తెలియపరిచారు. ఈ దశలో ఎలుకల నివారణ చేపట్టనట్లయితే ఎకరాకు 10 నుండి 30% పంట దిగుబడిలో ధాన్యం నష్టపోవాల్సి ఉంటుందని అన్నారు. కాబట్టి వరి పంట సాగు చేస్తున్న రైతులు అందరూ కూడా సామూహికంగా ఎలుకల నివారణ చేపట్టాలన్నారు. పల్నాడు



జిల్లా వనరుల కేంద్రం డి. డి.ఏ ఎం.శివకుమారి మాట్లాడుతూ ఒక కేజీ విషపు ఎర తయారిగాను నూకలు 96%(960 గ్రాములు),ఆయిల్ 2 రసాయనిక మందు 2% (20 గ్రాములు) చొప్పున కలిపి తయారు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఎలుకలలో ప్రత్యుత్పత్తి విధానం గురించి రైతులకు సవివరంగా వివరించారు. జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త ఎం. నగేష్ మాట్లాడుతూ సమగ్ర ఎలుకల నివారణ విధానం గురించి రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పిడుగురాళ్ల వారు బి. శ్రీకృష్ణదేవరాయలు ,మండల వ్యవసాయ అధికారి కే.దేవ దాస్, ఎంపీఈఓలు .రవిబాబు, హనుమంతరావు సుభాని, దిలీప్ కుమార్, గ్రామ నాయకులు,గ్రామ రైతులు పాల్గొన్నారు

# మంగళగిరి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ

-మూడు రోడ్ల అభివృద్ధికి రూ.9.86 కోట్ల నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

**మంగళగిరి,మేజర్ న్యూస్:**

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజక వర్గం లోని 3 రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు రూ. 9.86 కోట్లు మంజూర య్యాయి. ఈ క్రమంలో త్వరలో పనులు మొదలుపెట్టనున్నారు. దుగ్గిరాల - కొల్లి పర్ర, ఉండవల్లి-యర్రబాలెం వయా పెను మాక రోడ్డు, దుగ్గిరాల-పెదపాలెం రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 9 కోట్ల 86 లక్షల నిధులు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కింద విడుదల చేసింది. గుంటూరు జిల్లా లోని దుగ్గిరాల-కొల్లిపర్ర మధ్య 4 కి.మీ రోడ్డు అభివృద్ధికి రూ. 2.86 కోట్లు కేటా యించడం జరిగింది. అదే విధంగా ఉండవల్లి-యర్రబాలెం వయా పెనుమాక రోడ్డుకు సంబంధించి 6.45 కి.మీ రోడ్డు అభివృద్ధికి రూ. 5 కోట్లు, దుగ్గిరాల-పెద పాలెం మధ్య 3 నుంచి 6.2 కి.మీ రోడ్డు అభివృద్ధికి 2 కోట్లు కేటాయించడం జరి గింది. ఈ నిధుల విడుదలతో మంగళ గిరి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి శరవేగంగా జరగనుంది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇప్పటికే నియోకవర్గం లోని రోడ్లపై గుంతలు పూడ్చి ప్రయాణి కుల కష్టలు తీర్చారు. తాజా నిధుల విడుదలతో ఆయా గ్రామాల మధ్య రోడ్ల అభి వృద్ధి జరగనుంది. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధిపై గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. నిధుల కొరత పేరిట రోడ్ల వైపు కన్నెత్తి చూడకపోగా, రోడ్లు, భవనాల శాఖకు చెందిన స్థిరాస్తులను సైతం తాకట్టు పెట్టింది. అలాగే రోడ్ల సమస్యపై ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి ప్రజలు, ప్రజా సంఘాలు అనేకమార్లు తీసుకువెళ్ళినప్పటికీ ఫలితం దక్కలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి కార్యచరణ మొదలు పెట్టింది.

# కొడుకు, కోడలితో ప్రాణహాని

## మమ్మల్ని కాపాడాలంటూ దంపతుల వేడుకోలు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** కొడుకు, కోడలితో తమకు ప్రాణ హాని ఉందని, మమ్మల్ని కాపాడాలంటూ దంపతులు తాడే పల్లి పోలీసులను వేడుకున్నారు. సేకరించిన వివరాల మేరకు తాడే పల్లి రాధారంగా నగర్‌కు చెందిన కామినేని శ్రీనివాసరావు, తులసి దంపతులు తమ కుమారుడు త్రినాథ్ ,కోడలు మౌనికలు ఆస్తికోసం చంపాలని చూస్తున్నారని మంగళవారం తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు తమ ఫిర్యాదు తీసుకోవ డానికి నిరాకరిం చారని, అదేమంటే తమ కుమారుడు, కోడలు కు రాజకీయ పలుకుబడి ఉందని, కేసు తీసుకోమని సమాధా నం చెప్పారని కన్నీటి పర్యంతమయ్యారు.

# సంక్రాంతికి వస్తున్నాం చిత్ర అర్ధ శతదినోత్సవ వేడుకలు

గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :

గుంటూరు అమరావతి రోడ్డు లోని సురేష్ ఫిలిమ్స్ కార్యాలయంలో ప్రముఖ సినీ నటుడు వెంకటేష్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం అర్ధ శత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సురేష్ మూవీస్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్ జిల్లా మేనేజర్ మాదల రత్తయ్య చౌదరి మాట్లాడుతూ ఈ చిత్రం అందరూ చూడదగ్గ చిత్రం అని అదేవిధంగా 50 రోజులు పూర్తి చేసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు వస్త్రాలను పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళావాహిని అధ్యక్షుడు రచ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వెంకటేష్ అభిమానులు సంఘం నాయకులు సలీం మస్తాన్ సుభాని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రైతులు పంట నమోదు చేయించుకోవాలి



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

రైతులందరు పంట నమోదు చేయించుకోవాలని, వేసిన పంటను అమ్ము కోవాలంటే పంట నమోదు తప్పని సరి అని వ్యవసాయ శాఖ అధికారి అరుణ తెలియచేసారు. మంగళవారంమండల పరిధిలోని దమ్మాలపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోముందుగా ఏ ఓ అరుణ మాట్లాడుతూ గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుంది అని , దీని కొరకు ఆధార, సర్వే నెంబర్, ఫోన్ కావాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ, గ్రామంలో రైతులందరూ పాల్గొన్నారు.

# మెడికల్ షాపులకు అధికారుల వార్నింగ్



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట మెడికల్ షాపులకు అధికారుల వార్నింగ్ వైద్యుల పిక్స్రెప్షన్ లేకుండా మందులు షాపులలో ఎవరైనా విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పి జే వి సంతోష్ జిల్లా ఔషధ నియంత్రణ అధికారులు లక్ష్మణులు హెచ్చరించారు మంగళవారం హోల్సేల్ రిటైల్ మెడికల్ వ్యాపారులతో అవగాహన సదస్సు నిర్వహించారు రిసెప్షన్ లేకుండా మందులు ఇస్తే వారిపై డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ ప్రకారం కేసులు ఉంటాయని అన్నారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులు అన్నారు

# పరస్పర దాడులు ఇరువురికి తీవ్ర గాయాలు





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇరు కుటుంబాల మధ్య పరస్పర దాడులు జరిగాయి. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా, ఒక వ్యక్తికి, మహిళకు స్వల్ప గాయాలు అయ్యాయి. బాధితులు తేళ్లూరి దేవకుమార్(40), తేళ్లూరి సుందర్ రావు(68), కందుకూరి సాయి (20)కందుకూరి పుల్లమ్మ(45)లుగా గుర్తించారు.

పాత కక్ష్యల నేపథ్యంలో జరిగిన ఘటనగా భావిస్తున్నారు. సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిలో బాధితులు చికిత్స పొందుతున్నారు.బాధితుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో బాధితుల ఇద్దరిని ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ మేరకు సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# నృసింహుని మాలాధారణ దీక్ష స్వీకరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఎగువ సన్నిధి శ్రీ పానకాల స్వామి వారి ముఖ మండపంపై మంగళవారం నృసింహుని ఏకాదశ మాలాధారణ దీక్ష స్వీకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. దేవస్థానం ప్రధాన అర్చకులు, గురుస్వామి మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు భక్తులకు మాల వేసి దీక్ష ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వార్ల సేవా ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు మాలాధారణ దీక్ష స్వీకరించే భక్తులకు దీక్ష వస్త్రాలను ఉచితంగా అందజేశారు. సుమారు 200 మంది భక్తులకు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, న్యాయవాది రంగిశెట్టి లక్ష్మి మాట్లాడారు. దేవాలయంలో దీక్షలు సుమారు పదిమందితో ప్రారంభమై, నేడు 600 మంది పైగా భక్తులు దీక్షల స్వీకరిస్తున్నారన్నారు. తోట శ్రీనివాసరావు సుమారు 17 సంవత్సరాల నుంచి నరసింహుని మాలాధారణ దీక్ష స్వీకరించే భక్తులకు ఉచితంగా దీక్ష వస్త్రాలు పంపిణీ చేస్తూ, వారికి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయం ఆవరణలో అల్పాహారం, భోజనం( సద్ది) ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి గురుస్వామి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గోగినేని వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ ప్రతినిధి సైదా నాయక్, శివాలయం మాజీ ధర్మకర్త అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, భక్త బృందం ప్రతినిధులు బుర్రి సతీష్ ,హనుమంత నాయక్,మాదల గోపి, సారమేకల బాబి, సుబాని, చింకా మహేష్, చింకా లవణ్ కృష్ణ, రుద్రు వినయ్, పేరుబోయిన కోటేశ్వరరావు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి విజయోత్సవ సంబరాలలో యువ నాయకులు

## యరపతినేని నిఖిల్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

గురజాల నియోజకవర్గంలోని పిడుగు రాళ్ల పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సంబరాలలో యువ నాయకులు యరపతి నేని నిఖిల్, కూటమి నాయకులు పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మార్చి 31 నాటికి నూటికి నూరు శాతం వసూళ్లయ్యే లక్ష్యంగా పనిచేయాలి





**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలోని 2024 - 25 ఆర్థిక సంవత్సరము 31 -03- 2025 తో ముగియు చున్నందున ఆస్తి పన్ను ఖాళీ స్థలం పన్ను మరియు నీటి చార్జీలు 100% వసూలు పై ఈరోజు అనగా ది 04-03- 2025న వార్డు సచివాలయ కార్య దర్శులతో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రెవెన్యూ అధికారితో కమిషనర్ ఎం. జస్వంత్ రావు సమీక్షా సమావేశం నిర్వహించి పురపాలక సంఘ పరిధిలో బకాయిలు ఉన్న ప్రతి ఒక్క అసెస్మెంట్ యజమాని పన్ను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆస్తి పన్ను ఖాళీ స్థలం పన్ను మరియు నీటి చార్జీలు మార్చి 31 నాటికి నూటికి నూరు శాతం వసూళ్లయ్యే లక్ష్యంగా పనిచేయాలని కొత్తగా నిర్మించిన పాత భవనములపై అదనముగా నిర్మించిన భవనములను గుర్తించి పన్ను విధించవలసినదిగా పురపాలక సంఘ పరిధిలోని వార్డు సచివాలయ పరిపాలన కార్యదర్శులకు, రెవెన్యూ సిబ్బందికి మార్గనిర్దేశం చేసి ఉన్నారు. సదరు సమీక్ష సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ బి. కనకా రావు పురపాలక సంఘ రెవిన్యూ ఆఫీసర్ సి. కె. శ్రీనివాసరావు మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఎస్ బెయలి బాబు సయ్యద్ జహంగీర్ పాల్గొని ఉన్నారు పట్టణ ప్రజలందరూ ఆస్తి పన్ను ఖాళీ స్థలం పన్ను, నీటి చార్జీలు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పల వలసినదిగా కోరడమైనది ఇట్లు కమిషనర్ నరసరావుపేట పురపాలక సంఘం ఎం.జస్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విజన్ 2047ను ప్రతిబింబిస్తున్న బడ్జెట్ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 విజన్ కు తగిన విధంగా రాష్ట్ర బడ్జెట్ ఉన్నదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.మంగళవారం ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొని, బడ్జెట్ పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం కలిగిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు , సవాళ్ళను అధిగమించి, ప్రగతికి బాటలు వేసే విజినరి లీడర్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రము అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు వెళ్తుంది. ఇప్పుడు రాష్ట్రం ఎదుర్కొంటున్న అత్యంత కఠినతరమైనది. గత ప్రభుత్వ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయి. రాష్ట్రాన్ని వైకాపా తన అసమర్ధతతో అప్పుల ఊబిలోకి నెట్టివేయబడినది. ఈ ఈ క్లిష్ట సమయంలో 10 సూత్రాలతో 2047 విజన్ పెట్టుకోవడం అంటే ఓర్పు నేర్పు శ్రమతో కూడుకున్న ప్రయాణం. పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047 విజన్ కు తగిన విధంగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ బడ్జెట్ ఉన్నది. విద్య వైద్య వ్యవసాయ రంగాలకు పెద్ద పీట వేస్తూ 31,805 కోట్లు పాఠశాల విద్యకు, 2506 కోట్లు ఉన్నత విద్యకు కేటాయించడం భావితరాలకు బాటలు వేయడమే. 19,264 కోట్లు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమానికి కేటాయిస్తూ ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య భీమా కేటాయించడం చంద్రబాబు పరిపాలన దక్షతకు అద్దం పడుతుంది. గత వైసిపి ప్రభుత్వం బీసీలను అణచివేసినది. కానీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం 47,450 కోట్లు కేటాయించి ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధిని చాటుకుంది. గతంతో పోల్చుకుంటే అన్ని రంగాల్లో బలోపేతం చేస్తూ 3,22,350 కోట్లతో రూపొందించిన ఈ బడ్జెట్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆలోచన సమర్ధతకు ప్రతిబింబంగా కనిపిస్తుంది. గత వైసిపి విధ్వంస పాలనను చూసిన పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్లు ఆంధ్రప్రదేశ్ ను బ్లాక్ లిస్టులో పెట్టారని మొన్న పయ్యావుల కేశవ్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం ప్రతి ఆంధ్రుడి మనసును కలచివేసింది. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లో ఏ చిన్న పని చేయటానికి కూడా కాంట్రాక్టర్ లు ముందుకు రాని పరిస్థితి. అయితే మున్సిపల్ బిల్లులను వికేంద్రిక విధానం ద్వారా చెల్లించే అధికారాన్ని ఇవ్వటము ప్రభుత్వం యొక్క నిబద్ధతకు నిదర్శనమని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# అసెంబ్లీలో ప్రజాగళం వినిపించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అసెంబ్లీ వేదికగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ప్రజా గొంతుకై తన గళం విప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మకమైన పారిశ్రామిక విధానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూనే.. క్షేత్రస్థాయిలో వీటి అమలు కోసం తీసుకోవాల్సిన చర్యలపై విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకెళ్లేందుకు అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేయాలని, అప్పుడు ప్రభుత్వం ఆశించిన ఫలితం వస్తుందని సభాముఖంగా స్పష్టం చేశారు. గుంటూరు ఆటోనగర్ లో మోటారు వాహన వ్యాపారులు అధికంగా ఉన్నారని, ఈ ప్రాంతం మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం చేయూతతోపాటు అధికారుల సహకారం అవసరమని వివరించారు.

**రాష్ట్ర బడ్జెట్ పై ప్రత్యేక ధన్యవాదాలు**

2024-25 రాష్ట్ర బడ్జెట్ గత ఐదేళ్ల విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా



రూపుదిద్దిన సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్ లో అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యమిస్తూనే ప్రజారంజకంగా కూర్పు చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏపీ రాజధాని ఏది అని గూగుల్ లో సెర్చ్ చేసినా చెప్పలేని పరిస్థితి అని, ప్రస్తుతం చిన్న పిల్లవాడిని అడిగినా రాజధాని అమరావతి అని చెబుతున్నారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూలేని విధంగా సామాజిక పింఛన్లను పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం

- పారిశ్రామిక విధానంపై ప్రశంసిస్తూనే లోపాలపై చర్చ
- అధికారుల తీరుపై సభాముఖంగా ప్రస్తావన
- అన్ని రంగాలకు బడ్జెట్ కేటాయింపుపై సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు

చేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తోందని తెలిపారు. గృహ నిర్మాణాలకు నిధుల పెంపు, పీ4 మోడ్ లో అభివృద్ధి, తెలుగుభాషాభివృద్ధికి నిధుల కేటాయింపు, డ్రగ్స్ నియంత్రణ కోసం ఈగల్ టీమ్ ఏర్పాటు, మహిళలను మహారాణులను చేసేలా దీపం పథకం, మధ్యాహ్న భోజన పథకానికి నిధుల కేటాయింపు, టెంపుల్ టూరిజం డెవలప్ మెంట్, వైద్యానికి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపుపై, పారిశ్రామిక ప్రగతిపై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో మైనారిటీలకు కేటాయించిన నిధులపై సంతోషం వ్యక్తం చేస్తూనే, మరింత నిధులు కేటాయించాలని సభకు విన్నవించారు.

# గుండవరంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నారాకోడూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వీ. ప్రేమలత అన్నారు. మంగళవారం గుండవరం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలపై పలు సూచనలు చేశారు. అనంతరం చిరుధాన్యాలతో అంగన్వాడి సెంటర్లో ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. పలు అంగన్వాడీ కార్యకర్తలు పోషకాహారా లతో కూడిన పలు వంటకాలు తయారుచేసి ప్రదర్శించారు. చిన్నారులకు, మహిళలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యం గా ఉంటే ఆనందంగా ఉంటారని చెప్పారు. న్యూట్రిషన్, యోగా కార్యక్రమాల వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గుండవరం ప్రాథమిక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 |
| ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |

| | | | | |
|---|---|---|---|---|
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |